క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలోకి పలువురి చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన బూరుగుపల్లి వాసులు

కదిరి అర్బన్: బూరుగుపల్లికి చెందిన పలువురు గ్రామస్తులు బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో నారాయణస్వామి, యోగేశ్వర, అక్కులప్ప, గంగప్ప, ఆంజనేయులు, శ్రీనివాసులు, వెంకటరమణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, పార్టీ సీఈసీ సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి, సర్పంచ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వెబ్ క్యాస్టింగ్‌పై సమీక్ష



వీఆర్వోలతో సమావేశమైన తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎస్‌ఐ శ్రీనివాసులు

బత్తలపల్లి: మండలంలో సమస్యాత్మకంగా, ఇబ్బందికరంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అక్కడ వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు చేస్తామని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్‌ఐ శ్రీనివాసులతో కలిసి వీఆర్వోలతో వెబ్ క్యాస్టింగ్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మకమైన, ఇబ్బందికరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను వెంటనే గుర్తించాలన్నారు. ప్రతి వీఆర్వో గ్రామంలో రోజూ పర్యటించి ఏవైనా సమస్యలుంటే వెంటనే కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి అంటే 85 సంవత్సరాలు నిండిన వారు, వైకల్యం కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఓటరునూ బీఎల్‌ఓ కలిసి వారికి ఓటు ప్రాముఖ్యత వివరించి, పోలింగ్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ హోం ఓటింగ్ చేసే విధంగా తెలియపరచాలని సూచించారు.

ఓడీ చెరువులో కవాతు

ఓడీచెరువు: మండల కేంద్రంలో బుధవారం ఎస్‌ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో బీఎస్‌ఎఫ్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి,భద్రతల పరిరక్షణ కోసం ఈ కవాతు నిర్వహించినట్లు ఎస్‌ఐ వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో బీఎస్‌ఎఫ్ డీఎస్పీ గౌతమ్ కుమార్, నల్లమాడ, అమడగూరు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అసత్య కథనాలతో మభ్యపెట్టే యత్నం

నల్లమాడ: టీడీపీకి వంతపాడుతున్న 'ఎల్లో' మీడియా వైఎస్సార్‌సీపీ కార్యకర్తను వైకేపీ యానిమేటర్‌గా చిత్రీకరించి 'మేము మారం' శీర్షికతో బుధవారం కథనం ప్రచురించి అబాసుపాలైంది. ఇందులో నల్లమాడ మండలం తిప్పయ్యగారిపల్లికి చెందిన హరినాథరెడ్డిని వైకేపీ యానిమేటర్‌గా పేర్కొంటూ రాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు అచ్చేసింది. దీన్ని హరినాథరెడ్డి తీవ్రంగా ఖండించారు. వైకేపీ యానిమేటర్ తాను కాదని స్పష్టం చేశారు. తన భార్య ఎస్.రూప యానిమేటర్‌గా పనిచేస్తోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా రాయడం తగదన్నారు. తాను వైఎస్సార్‌సీపీ కార్యకర్తను అయినందున పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నానని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు.

సైనికుల్లా పనిచేయాలి



సమావేశానికి హాజరైన నాయకులు

కదిరి అర్బన్: కదిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ నెల 13 నుంచి 25 వరకు మండలంలోని 14 పంచాయతీల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రచారంలో అన్ని పంచాయతీల నాయకులు పాల్గొనాలన్నారు. పోలింగ్‌కు నెల రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ ప్రకాష్, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లింగాల మధుసూధన్‌రెడ్డి, నాయకులు బత్తల ఆదినారాయణ, మధుకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవ చేస్తా

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్



ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



మాట్లాడుతున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

తలుపుల: 'అమ్మా మీ ఓటు ఫ్యాను గుర్తుకు వేయండి – మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించండి' అని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ అభ్యర్థించారు. తలుపుల మండలం తురకవాండ్లపల్లి, కొరుగుట్టుపల్లి, యర్రసానివారిపల్లి, మాడికవాండ్లపల్లి, బురుజుపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు, బావాజీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సీఈసీ సభ్యులు పూలశ్రీనివాసులురెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టగా.. గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మీ గడపకు చేరాలంటే జగనన్నతోనే సాధ్యమన్నారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రఫినాయక్, సంయుక్తకార్యదర్శి కుర్లి శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, సర్పంచ్‌లు మల్లినాయుడు, దివాన్‌వలి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, నాయకులు వివేకానందరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివారెడ్డి, ఉత్తారెడ్డి, గంగిరెడ్డి, తులసిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాబు మాటలు నమ్మేదెవరు?

తనకల్లు: నిలకడ లేని చంద్రబాబు మాటలను నమ్మడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. తనకల్లు మండలం గుర్రంబైలులోని వైఎస్సార్‌సీపీ నాయకుడు అమూల్యనాథరెడ్డి ఇంటిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో 600 పైచిలుకు హామీలు ఇచ్చి చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారన్నారు. గెలుపొందిన తరువాత హామీలు అమలు చేయకుండా ఏకంగా మేనిఫెస్టోనే మాయం చేశారని మండిపడ్డారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇప్పటికే 'సూపర్ సిక్స్' హామీలు అంటూ ప్రచారం చేసి.. తాజాగా ఆ మేనిఫెస్టోను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ప్రజా మేనిఫెస్టో రూపొందిస్తామంటూ చెబుతున్నారన్నారు. పూటకో మాట మాట్లాడుతూ ప్రజల్లో చులకన అయిపోయారన్నారు. ఇన్నేళ్లు వలంటీర్లను ఇష్టారాజ్యంగా దూషించి, అవమానపరిచిన టీడీపీ అధినేత.. వారి సత్తా తెలుసుకుని, ప్రసన్నం చేసుకోవడానికి తాము అధికారంలోకి వస్తే రూ.10వేల జీతం ఇస్తానని మభ్య పెడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన పారదర్శక పాలన అంశాలే వైఎస్సార్‌సీపీ ఘన విజయానికి సోపానాలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద ఎద్దులోళ్లపల్లిలో రిటైర్డ్ జడ్జి రెడ్డప్పరెడ్డి, నాయకుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, తనకల్లులో మహిళా మండల కన్వీనర్ విజయలక్ష్మి, మైనారిటీ నాయకులు తబరేజ్, దేశాయ్‌వెంకటరెడ్డి, దేశాయ్‌గణేష్‌రెడ్డిలను మక్బూల్ అహ్మద్ మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు గిరీష్‌కుమార్ రెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, దేశాయ్‌సంజీవ్‌రెడ్డి, కొండా మల్లికార్జున, నాగభూషణరెడ్డి, అశోక్‌రెడ్డి, రెడ్డిపీరా, బాలిరెడ్డి, నాగార్జునరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో అధికారులదే కీలకపాత్ర





మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి, మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

ధర్మవరం అర్బన్: ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని ధర్మవరం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్, రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల పీఓలు, ఏపీఓలకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ పీఓలు, ఏపీఓల విధులకు సంబంధించిన పుస్తకాలను అందించామని, వాటిని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. ఎన్నికల విధులపై ప్రొజెక్టర్ ద్వారా శిక్షకులు రాంప్రసాద్, శ్రీనివాసులు, హేమంత్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, తహసీల్దార్ రమేష్, ఉప ఎన్నికల అధికారి షణ్ముకయాదవ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలి

పుట్టపర్తి అర్బన్: ఈ వీఎంలపై పూర్తి అవగాహన ఉండాలని, అనుమానాలు ఉంటే శిక్షణ తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో పీఓలు, ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి ఎన్నికల అధికారికీ శిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే ఇబ్బందులు ముందుగానే తెలుసుకొని ఎన్నికల విధులకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మాక్ పోలింగ్, ఫారాలు భర్తీ చేయడం, బ్యాలెట్ బాక్సుల సీలింగ్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ ఏజెంట్లు,రిసెప్షన్ కేంద్రాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఫైజుల్లా, ఈశ్వరయ్య, జయరాములు, తహసీల్దార్లు వేణుగోపాల్, కళావతి, భారతి, రామనాథరెడ్డి, నాగభూషణ, డీటీ నరసింహులు, ఈడీటీ మనోజ్‌కుమార్, స్వాతి, తదితరులు పాల్గొన్నారు. అన్ని విషయాలపై సుమారు గంట పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన ఇచ్చారు.

18 మంది వలంటీర్ల రాజీనామా



ఎంపీడీఓ ఆదినారాయణకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

ఎన్పీకుంట: మండల కేంద్రంలో 18 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఎన్పీ కుంట–1 సచివాలయం పరిధిలో 15 మంది, ఎన్పీ కుంట–2 సచివాలయం పరిధిలో ముగ్గురు తమ పోస్టులకు రాజీనామా చేసి లేఖలను బుధవారం ఎంపీడీఓ ఆదినారాయణకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు సేవ చేసుకునే అవకాశాన్ని తమకు కల్పించారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడంలో చిత్తశుద్ధితో పనిచేశామని అన్నారు. ప్రజలకు సేవ చేసే వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షాలు రాజకీయ కుట్రలు చేయడం సరికాదన్నారు. నిస్వార్థంగా సేవ చేసే తమపై చేస్తున్న వ్యాఖ్యలను నిరసిస్తూ రాజీనామా చేశామన్నారు. ఇకపై తామంతా కలిసికట్టుగా పనిచేసి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, కదిరి ఎమ్మెల్యేగా బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించుకునేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

ఖాద్రీశుని ఆలయ భూములకు 15న బహిరంగ వేలం

కదిరి టౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములను మూడేళ్ల హక్కు కోసం ఈ నెల 15న బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఈఓ వి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపం వెనుక ఉన్న 521 సర్వే నంబర్‌లో 1.67 ఎకరాలు, కుటాగుళ్ల 506 సర్వేనంబర్‌లో 0.82 ఎకరాలు, తుమ్మల రోడ్డులో 460 సర్వే నంబరులో 1.65 ఎకరాలు, నాగిరెడ్డిపల్లి, జైన్ స్కూల్ 252–8 సర్వే నంబర్‌లో 0.35 ఎకరాలు, నల్లచెరువు మండలం పంతుల చెరువు 268 సర్వే నంబర్‌లో 0.31 ఎకరాల భూమిని శ్రీఖాద్రీ ఆలయంలో వేలం పాట ఉంటుందన్నారు. గాండ్లపెంట మండలం జురుకువారిపల్లిలో 445 సర్వే నంబర్‌లో 5.92 ఎకరాలు, దొరణాల ఎలిమెంటరీ పాఠశాల్లో, కఠారుపల్లిలో 347 సర్వే నంబర్‌లో 10.80 ఎకరాలు, 1322 సర్వే నంబర్‌లో 0.36 ఎకరాలు, యోగివేమన ఆలయంలో 1 గుంటక, తలుపుల మండలం లక్కసంద్రం 202–4 లెటర్‌లో 4.86 ఎకరాల భూమిని లక్క సంద్రంలో మధ్యాహ్నం 2–30 గంటలకు, గంజివారిపల్లి, పెద్దన్నవారిపల్లిలో 992 సర్వే నంబర్‌లోని 11.49 ఎకరాల మెట్ట భూమి వేలం పాట గంజివారిపల్లిలో మధ్యాహ్నం 3 గంటలకు, చిలమత్తూరు మండలం మొరసపల్లిలో 180–2 లెటర్‌లోని 0.20 ఎకరాలు, 180–5 లెటర్‌లోని 0.06 ఎకరాల తరి భూమిని మొరసపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.2 వేలు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 90004 90670 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రంజాన్‌ను ప్రశాంతంగా జరుపుకోండి



ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న సీఐ రామయ్య

పుట్టపర్తి టౌన్: ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందును రంజాన్ పండుగను ప్రశాంతగా జరుపుకోవాలని పుట్టపర్తి రూరల్ సీఐ రాగిరి రామయ్య ముతవల్లులకు సూచించారు. బుధవారం పుట్టపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గ్రామీణ ప్రాంతాల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉందని, ఈ రెండు నెలలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే గ్రామాల్లో బైండోవర్లు, కార్డన్ సర్చులు, పల్లె నిద్రలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. బుధవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు రంజాన్ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముస్లింలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా అప్రమత్తంగా ఉండి పార్టీకు అతీతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. గొడవలు జరగకుండా మత పెద్దలు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని 'మీరు, మేము ఇద్దరు సంతోషంగా ఉండి మన గ్రామాన్ని మనమే కాపాడుకొందా'మని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కృష్ణమూర్తి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన



కళాకారులతో నాట్యాచార్యులు బాబు బాలాజీ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్యాచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామలాలిత్య శిష్య బృందం నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. బుధవారం ఆలయ ప్రాంగణంలో గణపతి, నటరాజ, వెంకటేశ్వర, అలమేలు మంగ, రాముడు, కృష్ణుడు, దత్తాత్రేయుని వర్ణిస్తూ 21 నాట్య ప్రదర్శనలు ఇచ్చారు. నాట్యాన్ని చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

'వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతున్నాం'



ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దీప్లా నాయక్, రామ్లానాయక్

గాండ్లపెంట: తాము వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతున్నామని నల్లగుట్టతండాకు చెందిన దీప్లానాయక్, రామ్లానాయక్ స్పష్టం చేశారు. వారం కిందట తమను టీడీపీ నాయకులు కదిరికి పిలచుకెళ్లి పచ్చ కండువాలు వేశారన్నారు. తమకు ఇష్టం లేకపోయినా వారు టీడీపీ కండువాలు వేశారని చెప్పారు. మనసు చంపుకొని అందులో ఉండలేక తిరిగి తాము వైఎస్సార్‌సీపీలో కొనసాగేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి జైజవాన్, జైకిసాన్ ఆంజనేయులు, గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో తాము వైఎస్సార్‌సీపీలో చేరామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ విజయం కోసం తాము పనిచేస్తామని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో ఓసూరమ్మకు బోనాలు

తాడిమర్రి: కునుకుంట్లలో ఓసూరమ్మ దేవతకు గ్రామస్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఉగాది పండుగ మరుసటి రోజున గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో బోనాలు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా కునుకుంట్లలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు నెత్తిమీద ఎత్తుకుని ఓసూరమ్మ ఆలయంలో సమర్పించి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తాడిమర్రి పెద్దమ్మ, చౌడమ్మ, అంకాలమ్మ, కునుకుంట్ల యల్లమ్మ, పెద్దకోట్ల చౌడేశ్వరీదేవి, పెద్దమ్మ, నార్సింపల్లి, దాడితోట, నిడిగల్లు గ్రామాల్లోని పెద్దమ్మ తల్లి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకటగారిపల్లిలో బోనాలు

బత్తలపల్లి: వెంకటగారిపల్లిలో సత్యమ్మ గ్రామ దేవతకు గ్రామస్తులు బుధవారం బోనాలు తీసుకువెళ్లి, జంతుబలులు నిర్వహించారు. ఏటా ఉగాది పండుగ అనంతరం మరుసటి దినం బోనాలు పట్టడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామ నడిబోడ్డున ఉన్న సత్యమ్మ తల్లిని అందంగా అలంకరించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి కొత్త కుండలో చేసిన తీపి అన్నం, టెంకాయలు, పూలు తీసుకుని ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ పూజల అనంతరం గ్రామస్తులు మూగజీవాలను సత్యమ్మ తల్లికి బలి ఇచ్చారు.

గ్రామ దేవతలకు జంతుబలులు


తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ అనంతరం ప్రజలు పలు దేవాలయాలలోని దేవతా విగ్రహాల ముందు బుధవారం జంతుబలులు నిర్వహించారు. వెంకటగారిపల్లి, ఎం.చెర్లోపల్లి, పోట్లమర్రి, గంటాపురం, వేల్పుమడుగు, రాఘవంపల్లి, ముష్టూరు, లింగారెడ్డిపల్లి, అనంతసాగరం, సంజీవపురం, యర్రాయపల్లి, జ్వాలాపురం, అప్రాచెరువు, చెన్నరాయపట్నం, ఓబుళాపురం, పత్యాపురం, డి.చెర్లోపల్లి, నల్లబోయనపల్లి, ముద్దనపల్లి, కాటమకుంట, ఉప్పర్లపల్లి, దంపెట్ల తదితర గ్రామాలలో ప్రజలు జంతుబలులు గావించి పంటలు పుష్కలంగా పండాలని దేవతలను వేడుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో టెంకాయలు, చీనీపండ్లు విసురుతూ సరదాగా పందేలు ఆడారు.

పోతలయ్య స్వామికి బోనాలు

ముదిగుబ్బ: కొడవండ్లపల్లిలో బుధవారం పెద్దమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినం అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పోతలయ్య స్వామికి బోనాలు సమర్పించారు. గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామిని కోరుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ జాతర

నల్లచెరువు: మండలంలోని ఓరువాయి, నల్లచెరువు గ్రామాల్లో రేణుకా ఎల్లమ్మ జాతరను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత అమ్మవారిని అలంకరించి, పూజలు అభిషేకాలు చేశారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.



కునుకుంట్లలో ఓసూరమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో పోతలయ్య స్వామి

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి అమ్మవారి ఊరేగింపు

అమడగూరు: ఏటా చైత్రమాసంలో నిర్వహించే చౌడేశ్వరీ ఉత్సవాల్లో భాగంగా మొదటగా గ్రామాల ఊరేగింపునకు అమ్మవారు సిద్ధమయ్యారు. బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ పాట్టా పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని ఆలయం నుంచి ఏ కొత్తపల్లికి తీసుకెళ్లారు. నేటి నుంచి 16 రోజుల పాటు 16 గ్రామాల్లో అమ్మవారు ఊరేగింపు జరగనుంది. తిరిగి 23వ తేదీ పౌర్ణమి రోజున అమ్మవారు గుడికి చేరుకుంటారు. ఆ రోజు నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గురువారం కొత్తపల్లిలో అమ్మవారిని ఊరేగించి పూజలు నిర్వహించనున్నారు.

ఇంటి పన్నులు 30లోపు చెల్లించండి

కదిరి టౌన్: మున్సిపాలిటీ పరిధిలో 2024 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు ఈ నెల 30లోపు ఒకేసారి చెల్లించిన వారికి పన్ను మొత్తంలో 5 శాతం మినహాయింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని, పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

అమడగూరు: కొట్టువారిపల్లి శివారులో ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ మగ్బూల్‌బాషా బుధవారం తెలిపారు. వారి నుంచి రూ.8,400 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

మరమ్మతులు చేయించండి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మరమ్మతులు చేయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓకు, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. అంబేడ్కర్ జయంతి రోజునాటికి మరమ్మతులు పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు.

రంజాన్ శుభాకాంక్షలు



దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

పుట్టపర్తి టౌన్/ధర్మవరం: పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గ ముస్లింలకు ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ అల్లా చల్లని దీవెనలు అందించి సకల శుభాలు కలగజేయాలని ఆకాంక్షించారు. నెల రోజులుగా చెడుకు దూరంగా ఉండి మంచి అలవాట్లు, మంచి పనులతో ఎలా మెలిగారో జీవితమంతా వాటిని అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ఆధ్యాత్మిక చింతన కలయికే రంజాన్ అని అభివర్ణించారు.

'పరిటాలవి స్వార్థ రాజకీయాలు'

రామగిరి: బడుగు, బలహీన వర్గాలను మూడు దశాబ్దాలుగా మోసం చేసింది మీరుకాదా అని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పరిటాల కుటుంబాన్ని ప్రశ్నించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలపై కేసులు పెట్టించారని మాజీ మంత్రి పరిటాల సునీత చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, జెడ్పీటీసీ నాగార్జున ఖండించారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉండి పేదలకు చేసిందేమీ లేదన్నారు. అప్పట్లో ఆర్వోసీ పేరుతో బడుగు బలహీన వర్గాలను (బోయ, కురుబ, మాదిగ) వంచించారని ఆరోపించారు. మీ స్వార్థం కోసం వారిని వాడుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే కులం, మతం, పార్టీ తేడా లేకుండా పథకాలు అందిచారన్నారు. టీడీపీ కూటమి ఇచ్చే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలను రెచ్చగొట్టినా వారు ఏమాత్రం నమ్మరన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డిని మరోసారి ప్రజలు దీవిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మీనుగ నాగరాజు, రాజేష్, నరేంద్ర, చెన్నకేశవరెడ్డి, రామ్మూర్తి, సిద్ధన్న మండల అగ్రీ బోర్డ్ చైర్మన్ నరసింహారెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, జనార్దన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

ఓడీచెరువు: మండల కేంద్రంలోని విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత ఎం.ఫక్రుద్దీన్ రంజాన్ సందర్భంగా పలువురు ముస్లిం కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మృతురాలికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బీడుపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్ద బయపరెడ్డి భార్య చెన్నక్రిష్ణమ్మ (65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బీడుపల్లికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, నెడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, సహకారసంఘం అధ్యక్షులు రుషీకేశవరెడ్డి, నాయకులు చింతా శ్రీధర్ రెడ్డి, దాసిరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



వెంకటరమణకు నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లచెరువు: గాజేఖాన్‌పల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త వెంకటరమణ (78) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మొండెం రవికుమార్‌రెడ్డి బుధవారం మృతుని స్వగ్రామానికెళ్లి నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు తక్షణసాయంగా మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భర్త డాక్టర్ శంకర్, మాజీ సర్పంచులు నరసిహారెడ్డి, రమణారెడ్డి నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, మధు, లక్ష్మీపతి, అంజనేయులు, షంషీర్, ఆటోరఫీ తదితరులు పాల్గొన్నారు.